# అంబేద్కర్ చూపిన బాటలో నడుద్దాం



మెట్‌పల్లి: ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి భారత రాజ్యాంగం పుస్తకం అందజేస్తున్న ఎండీ అవేజ్

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

మెట్‌పల్లి, ఏప్రిల్ 14: అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరం నడుద్దామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, సమాజంలో అసమానతలను రూపుమాపుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం అనేక అంశాలను రాజ్యాంగంలో పొందుపర్చారని, భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కేసీఆర్ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీఆర్‌ఎస్ పాలన కొనసాగిందని గుర్తు చేశారు. అంతకు ముందు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పుస్తకాలను ఎమ్మెల్యే, డీఎస్పీ రాములు, సీఐ అనిల్‌కుమార్, ఎస్‌ఐ కిరణ్‌కుమార్, వివిధ పార్టీల నాయకులకు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పీసీసీ కో-ఆర్డినేటర్ ఎండీ అవేజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కోరుట్ల పట్టణంలో..**

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, దారిశెట్టి రాజేశ్, ఎండీ ఫయీం, చీటి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, నాయకులు నర్సయ్య, అనిల్, రాజిరెడ్డి, భాస్కర్, గంగాధర్, విశ్వనాథం, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, సంతోష్, శోభన్, కవిత, రాధ, సురేందర్, మురళి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతను ఆరాధించాలి


అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఏప్రిల్ 14: భగవంతుడిని ఎలా ఆరాధిస్తారో, అంబేద్కర్‌ను అలానే ఆరాధించాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి సోమవారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన తాళాలు తీయాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా పదేళ్లు పాలనను కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కేసరి బాబు, మాజీ జడ్పీటీసీ మహేశ్, నాయకులు ఆనందరావు, గంగాధర్, ఆనంద్ రావు, ప్రవీణ్, గంగాధర్, ముత్తయ్య, వేణు, హరీశ్, సన్నిత్ రావు, ప్రతాప్, చందు, భగవాన్, సురేశ్ పాల్గొన్నారు.

## వీడ్కోలు హంగామా

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సోమవారం తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, ప్రిన్సిపాల్ కిరణ్, డైరెక్టర్లు రామకృష్ణశర్మ, సత్యంరావు, కృష్ణ, రాజేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'బడిబాట' కరపత్రం ఆవిష్కరణ


బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో రాము, ఉపాధ్యాయులు

కథలాపూర్, ఏప్రిల్ 14: అంబారిపేట ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన 'బడిబాట' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం జగిత్యాలలో డీఈవో రాము ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, అందిస్తున్న విద్య, సాంస్కృతిక కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాన్ని ఉపాధ్యాయులు తయారు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు డీఈవో రాము సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బచ్చు సృజన, ఉపాధ్యాయులు కరుణాకర్, అనూష పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి ఆత్మీయ సత్కారం


విశ్రాంత ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: మండలంలోని సంగెం ప్రాథమిక పాఠశాలలో 1983 నుంచి 1991 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు నల్ల శంకర్ ఉద్యోగ విరమణ పొందగా ఆత్మీయ సత్కారం చేశారు. కాగా, నల్ల శంకర్ పక్క గ్రామమైన నాగులపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి గత నెల 31న ఉద్యోగ విరమణ పొందారు. కాగా, సంగెంలో నల్ల శంకర్ దంపతులను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాల, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేశం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కొడిమ్యాల: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మల్యాల: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


జగిత్యాల: పట్టణంలో మాట్లాడుతున్న విప్ లక్ష్మణ్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, తదితరులు

# ఊరూరా అంబేద్కర్ జయంతి

- రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సంఘాల నాయకులు



జగిత్యాల కలెక్టరేట్: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్లరూరల్/జగిత్యాల కలెక్టరేట్/జగిత్యాల రూరల్/సారంగాపూర్/కొడిమ్యాల/మేడిపల్లి/పెగడపల్లి/వెల్గటూర్/ మెట్‌పల్లి రూరల్/ మల్లాపూర్/ మల్యాల/రాయికల్/కథలాపూర్, ఏప్రిల్ 14: జిల్లా వ్యాప్తంగా సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సంఘాల, పార్టీల నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్ స్పందన, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జ్యోతి-లక్ష్మణ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు. అలాగే, టీఎన్జీవో భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. అలాగే, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ అశోక్‌కుమార్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్‌రావు, డీసీఆర్‌బీ డీఎస్పీ సురేశ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వేణు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాలలోని తహసీల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి తపస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల (పదో తరగతి స్పాట్ కేంద్రం)లో డీఈవో రాము నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి సింగిల్ విండో చైర్మన్ మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం, బన్నీ, గంగాధర్, విజయ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొడిమ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కోనాపూర్‌లో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు రవీందర్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, సీఐ రవి, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్, మేడిపల్లి, భీమారం, పెగడపల్లి, వెల్గటూర్, ఎండపల్లి, కథలాపూర్, మెట్‌పల్లి, రాయికల్, మల్లాపూర్ మండలాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పార్టీల, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, అడిషనల్ పీపీ ఆనంద్‌గౌడ్, ఏజీపీ అబ్దుల్ హఫీజ్, సూపరింటెండెంట్ మురళి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి రాందాస్, సాంస్కృతిక కార్యదర్శి సుమలత, కోశాధికారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు సురభి నవీన్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్యాలలోని బ్లాక్ చౌరస్తాలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో అవునూరి స్వాతి, ఎంపీవో ప్రవీణ్, సీఐ నీలం రవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లీశ్వరీ, సహకార సంఘం అధ్యక్షుడు రాంలింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణ

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14: అంబేద్కర్ అందరివాడని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండలంలోని కేశాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం తహసీల్దార్ ప్రసాద్, మహిళలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ కేంద్ర మంత్రి పదవి, వివిధ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. అలాగే, మండలంలోని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, నాయకులు జువ్వాడి కృష్ణారావు, సురభి నవీన్, నితిన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఆనంద్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు శేఖర్, ఇంద్రయ్య, మాజీ సర్పంచ్ పోశెట్టి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోరపెల్లిలో పిచ్చికుక్కల స్వైర విహారం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 14: జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలో సోమవారం పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. పది మందిపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి పిచ్చికుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజల దాహం తీర్చడం అభినందనీయం



తాగునీరు అందిస్తున్న డీఎం కల్పన

జగిత్యాల టవర్ సర్కిల్, ఏప్రిల్ 14: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో సత్యసాయి సేవాదళ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన, సత్యసాయి సేవాదళ్ కన్వీనర్ బట్టు రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహం తీర్చడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిటుమల్ల లక్ష్మీనారాయణ, గుండా రాజశేఖర్, కొత్త ప్రతాప్, ఆనంద్, రాచకొండ విద్యాధర్, తాటిపర్తి దశరథ రెడ్డి, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వూటూరి భాస్కర్, వూరడి ఆనందం, మోటూరి శంకర్, వూటూరి నాగరాజు, సామ సునీల్, గణపతి నరేందర్, కొత్త లక్ష్మీనారాయణ, బొద్ల లక్ష్మణ్, కటకం చంద్రమోహన్, అమిరిశెట్టి ప్రభు, కట్కూరి మల్లేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కథలాపూర్, ఏప్రిల్ 14: కథలాపూర్ మండలం సిరికొండ, తక్కళ్లపెల్లి గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కందరి జీవన్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల నరేశ్, డైరెక్టర్లు కందరి కిషన్ రెడ్డి, వాకిటి రాజారెడ్డి, గంగారెడ్డి, అల్లకొండ విజయ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, రాజు, లింగంగౌడ్ పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి

నమస్తే తెలంగాణ
CLASSIFIED

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, గుంజి మల్లికార్జున్ S/o. గుంజి రమణయ్య H.No. 1-8-10/1, ఆదర్శనగర్ మెట్‌పల్లి టౌన్ మరియు మండలం జగిత్యాల జిల్లా, నా పాస్‌పోర్ట్ నెం. P6900458 హైదరాబాద్ నుంచి మెట్‌పల్లికి బస్సులో వెళ్తున్నప్పుడు పోయింది. ఒక వేళ ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి కాల్ చేయండి. సెల్ : 9985273703

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి

జగిత్యాల, ఏప్రిల్ 14: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌వో కృష్ణకాంత్, ఎల్‌ఎఫ్ రవీందర్, మధు, నాయకులు సత్యం, శరత్‌రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పవన్, మహేశ్, వెంకటేశ్, భిక్షపతి, మనోహర్, ప్రవీణ్ రావు, లవకుమార్, అధికారులు మల్లేశం, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## వనం వీడి జనంలోకి..

- కుటుంబసభ్యుల చెంతకు మావోయిస్టు వసంత


కుటుంబ సభ్యులతో పసుల వసంత

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: సుమారు 30 ఏళ్ల తర్వాత మావోయిస్టు బత్తుల గంబాల్ అలియాస్ పసుల వసంత వనంబాట వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గల తన నివాసం వద్ద సోమవారం ఆమె బంధువులను కలిశారు. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్లకు చెందిన పసుల రాంరెడ్డితో కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన బత్తుల నడిపి గంబాలకు చిన్నతంలోనే వివాహమైంది. పసుల రాంరెడ్డి 1979లో పీపుల్స్ వార్‌లో చేరగా, కొద్ది రోజులకే అరెస్టు అయ్యాడు. జైలు నుంచి విడుదలయ్యాక ఏడాదిపాటు ఇంటి వద్ద ఉన్నాడు. మళ్లీ పీపుల్స్ వార్‌తో అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎనిమిదేండ్ల తర్వాత రాంరెడ్డితో వసంత పీపుల్స్ వార్‌లోకి వెళ్లారు. అజ్ఞాతంలో ఉండగానే కూతురు భవాని జన్మించింది. ముంబైలో ఉండే రాంరెడ్డి అన్న సాయిబాబాకు భవానిని ఐదేండ్లు ఉన్నప్పుడే అప్పగించి వనంలోకి వెళ్లింది. కాగా, అనారోగ్యంతో బాధపడుతూ గత నవంబర్‌లో కాంకేర్ జిల్లా పోలీసులకు పట్టుబడింది. జనవరి 31న వసంతతోపాటు మరో 8మంది లొంగిపోయినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు ప్రకటించి, తెలంగాణ ఇంటెలిజెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో వసంత కూతురు భవాని ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లి తల్లిని తీసుకొచ్చారు. కోరుట్ల పట్టణంలో అన్న రాజం, అక్క పెద్ద గంబాలు, చెల్లెలు మమతతో పాటు బంధువులను కలిసి కంటతడిపెట్టారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



వృద్ధుడికి కంటి పరీక్ష చేస్తున్న డాక్టర్

మేడిపల్లి, ఏప్రిల్ 14: కొండాపూర్‌లోని పద్మశాలీ సంఘం కల్యాణ మండపంలో సోమవారం రేకుర్తి కంటి దవాఖాన, జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 132 మందికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 46 మందిని శస్త్ర చికిత్సల కోసం బస్సులో రేకుర్తికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మెన్నేని కిరణ్ రావు, అనుమల్ల విలాస్, అభిలాష్, వినోద్‌కుమార్, గంగాధర్, వడ్లగట్ట శంకర్, పంచాయతీ కార్యదర్శి ఇసాక్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆటో బోల్తా: మహిళా కూలీలకు గాయాలు

- డ్రైవర్ పరిస్థితి విషమం

శంకరపట్నం, ఏప్రిల్ 14: మండలంలోని ఆముదాలపల్లిలో మహిళా కూలీలతో వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ సహా ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం.. రాజాపూర్ ఎస్సీ కాలనీకి చెందిన కనకం అంజయ్య రోజూ తన ప్యాసింజర్ ఆటోలో వ్యవసాయ పనులకు మహిళా కూలీలను తీసుకెళ్తాడు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం అంజయ్య తన ఆటోలో తమ కాలనీకే చెందిన మహిళా కూలీలను వీణవంక మండలం కాపులపల్లికి మక్క కంకి తీయడానికి తీసుకెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఇళ్లకు తిరిగి వస్తుండగా ఆటో ఆముదాలపల్లి శివారులోని వంతెన వద్ద ప్రమాదవశాత్తు అదుపు తప్పి వంతెన కింద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ఆయన భార్య సారమ్మ, కోడుళ్లు నందిని, సంగీత, కుక్కమూడి వీరయ్య, అతడి భార్య ఎల్లమ్మ, అలాగే మాతంగి మధునమ్మ, మాతంగి శంకరమ్మ గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్షతగాత్రుల కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేట్ వాహనాల్లో జమ్మికుంట, హుజూరాబాద్ దవాఖానలకు తరలించారు. వీరిలో ఆటో డ్రైవర్ అంజయ్యతో పాటు మధునమ్మ, శంకరమ్మకు తీవ్ర గాయాలు కాగా, హుజూరాబాద్ నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. వీరిలో అంజయ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఘటనా స్థలాన్ని కేశవపట్నం పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు.

## ధాన్యం తూకంలో కోత విధించవద్దు

- కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


మల్లాపూర్: ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్/కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో తాలు, తేమ పేరిట తూకంలో కోత విధించవద్దని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిర్వాహకులకు సూచించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు కోరుట్ల మండలం ఏకీన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, కేంద్రాల్లో సమస్యలుంటే రైతులు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. మల్లాపూర్‌లో ఏఎంసీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, బద్ధం అంజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, సీఈవో భూమేశ్, కార్యదర్శి సురేందర్, ఏకీన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, పీఏసీఎస్ చైర్మన్లు నర్సారెడ్డి, ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, కోరుట్ల ఏఎంసీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి చేయూత

జగిత్యాల టవర్ సర్కిల్, ఏప్రిల్ 14: పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన ఎలగొండ నర్సయ్య-లత దంపతుల కూతురు లావణ్య వివాహం నిశ్చయమైంది. కాగా, భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు రూ. 10 వేలు, గీతా సిల్క్ హౌస్ అధినేత కస్తూరి శశిధర్ పెండ్లి పట్టు చీర సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు చిలుకమారి శ్రీనివాస్, కొక్కుల సుదర్శన్, అనుమల్ల శ్రీనివాస్, ఆకు బత్తిని శ్రీనివాస్, మానపురి శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, వేముల శంకర్, జోగ మల్లేశం, మాచర్ల శంకర్, బోగ రాజేశం, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి సత్కారం

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 14: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతోత్సవాలు విజయవంతంగా పూర్తికావడంతో సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్‌ను ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, జయంతోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులులేకుండా ఏర్పాట్లు కల్పించిన పోలీస్‌శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్, మల్యాల సీఐ రవి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, ఎస్‌ఐ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## జయంత్యుత్సవాల ఆదాయం @ రూ. 1.67 కోట్లు

మల్యాల, ఏప్రిల్ 14: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన హనుమాన్ చిన్న జయంత్యుత్సవాల్లో వివిధ సేవల రూపంలో ఆలయానికి రూ. 1.67 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంతరావు తెలిపారు. గతేడాది రూ. 1,50,05,535 రాగా, ఈసారి రూ. 1,67,73,800 వచ్చినట్లు పేర్కొన్నారు. ఈసారి రూ. 17,68,265 అధికంగా వచ్చినట్లు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సత్కారం

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్‌ని పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, బీఆర్‌ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఫయీం, నాయకులు పొట్ట సురేందర్, బొమ్మ రాజేశం, తదితరులు ఉన్నారు.